# మైనంపల్లి గ్రాండ్ ఎంట్రీ @ మెదక్

కాంగ్రెస్‌లో చేరిక తర్వాత
తొలిసారి మెదక్ రాక

ఏడుపాయల
అమ్మవారికి పూజలు

అడుగడుగునా
ఆత్మీయ స్వాగతాలు

8 లో






# మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం | 5 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9






# కాంగ్రెస్‌వి మోసపూరిత వాగ్దానాలు

- 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేసీఆర్‌ది
- కాంగ్రెస్ పాలనలో త్రాగునీరు, కరెంటు కష్టాలు
- గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న బీజేపీ
- రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్
- అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం
- ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్,అక్టోబర్ 4,(మనం న్యూస్): దశాబ్దల కాలం పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలో రావడానికి మోసపూరిత వాగ్ధానాలు చేస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కనపేట మండలంలో ఆమె పర్యటించారు. ఈసందర్భంగా చౌడుతండ, మంజునాయక్ తండాల్లో రూ.1 కోటి 81 లక్షలతో నిర్మించనున్న నిర్మాణ పనులకు శంకుస్థాపన, నరిరాంతండా వయా దేక్యానాయక్ తండ రూ.1.58 కోట్లతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, దేవా నాయక్ మిగతా 2లో..

## పట్టణాలకు ధీటుగా గ్రామాల అభివృద్ధి

గ్రామీణ ప్రాంతాల్లో సకల సౌకర్యాల కల్పన

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

9 లో



# పేదల కోసం పెద్దాసుపత్రి

### అన్ని సేవలు ఒకే చోటే

### నేడు ప్రారంభించనున్న మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, అక్టోబర్ 04, మనం న్యూస్ ప్రతినిధిః వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన సంబంధిత శాఖ మంత్రి హరీష్‌రావు నియోజకవర్గంలో అత్యాధునిక, అత్యుత్తమ సేవలు కలిగిన పెద్దాసుపత్రి ఇక ప్రజలకు సేవలందించనుంది. ఇన్నాళ్లు కాసింత క్లిష్టమైన పరిస్థితి ఉంటే చాలు హైదరాబాద్ వెళ్లండి, కరీంనగర్ వెళ్లండి అనే మాటలకిక చెల్లుచీటి. ప్రజల ఆరో గ్యమే లక్ష్యంగా ఒక్కో అడుగు ముందుకేస్తూ ఏకంగా వేయి పడకల ప్రభు త్వాసుపత్రిని నిర్మించి సకల సౌకర్యాలు కల్పించి నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు మంత్రి హరీష్‌రావు. ఎన్సాన్‌పల్లి శివారులో ని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో అత్యాధునిక సౌకర్యాలు, కార్పోరేట్ స్థాయి హంగులతో హైదరాబాద్‌లోని మిగతా 2లో..



# కాంగ్రెస్‌వి మోసపూరిత వాగ్దానాలు



మొదటి పేజీ తరువాయి..

తండా, బోరింగ్ తండాల్లో రూ.58 లక్షలతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌తో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ శంకుస్థాపనలు చేసారు. ఆనంతరం బంజారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఆమె అన్నారు. తెలంగాణలో 3146 తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని ఆమె కొనియాడారు. రూ.4 వేల కోట్లతో గిరిజన ఆవాసాలకు రోడ్లు వేయించడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం..బీఆర్ఎస్ చేతల ప్రభుత్వమన్నారు. మా తండాలో మా రాజ్యం అనే నినాదాన్ని సీఎం కేసీఆర్ సాకారం చేసారని ఆమె గుర్తు చేసారు. సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుభీమా పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. కళ్యాణలక్ష్మి, మిషన్ భగీరథ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. బీజేపీ నాయకులు గిరిజనుల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని ఆమె మండిపడ్డారు. తెలంగాణలో నాలుగు వేల పెన్షన్ ఇస్తామని చెబుతున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలో రూ.700 మాత్రమే ఇస్తున్నారని ఆమె గుర్తు చేసారు. ఇన్నేళ్ళు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏం చేసిందో చెప్పాలని ఆమె సవాలు విసిరారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్ధానాలను ప్రజలు నమ్మే పరస్థితిలో లేరన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని దశాబ్దల పాలు పరిపాలించిన కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు త్రాగునీరు కష్టాలు, కరెంటు కష్టాలుండేవన్నారు. కరెంట్, విత్తనాలు, సాగు, తాగు నీటి కొరతలతో రాష్ట్ర ప్రజలు సతమతమయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ సీఎం అయ్యాక కష్టాలు అన్నీ తీరాయని ఆమె తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఉంటే సమస్యలను పరిష్కరించవచ్చని సీఎం కేసీఆర్ నిరూపించారన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల సంక్షేమానికి వారి అభ్యున్నతికి పథకాలు అమలు చేస్తున్నది ఒక్క తెలంగాణనే అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం



జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ పాలనను, హుస్నాబాద్‌లో ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్‌ను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి



చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జడ్పీచైర్మన్ సుధీర్ కుమార్, జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, జడ్పీటీసీ భూక్య మంగ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, ఎంపీటీసీ సాంబరాజు, ఎంపీపీలు కొక్కుల కీర్తి, అనిత, జడ్పీటీసీ వంగ రవీందర్, బంజారా నాయకులు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

### అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం
### ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసామన్నారు. మూడవసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాని మరోసారి నన్ను మీరు ఆశీర్వాదించాలని ఆయన కోరారు. అడగగానే గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా తండాలకు నిధులు మంజూరీ చేసిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గిరిజన అభివృద్ధికి రూ.81.40 కోట్లు నిధులు మంజూరీ అయ్యాయని ఆయన స్పష్టం చేసారు.

## బడ్జెట్ తగ్గిస్తూ కూలీల హక్కులు కాలరాస్తున్న కేంద్రం

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్, అక్టోబర్ 04, మనం న్యూస్: దేశంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో ఉపాధిహామీ నిధులకు కోత విధిస్తూ కూలీల హక్కులను కాలరాస్తుందని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తమ తమ పార్టీలు ఉపాధిహామీ చట్ట పరిరక్షణకు కూలీల హక్కులను కాపాడేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలన్నారు. ఉపాధిహామీ కూలీలకు రక్షణ లేకుండాపోయిందని, ఉపాధిహామీ కూలీలకు కేంద్రం బడ్జెట్ కేటాయించకుండా హక్కులను కాలరాస్తుందన్నారు. ఆన్‌లైన్ హాజరు, ఆధార్ సీడింగ్ పనులను డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతూ ఉపాధిహామీ చట్టాన్ని అడుగడుగునా ఉల్లంఘిస్తుందన్నారు. రెండు వందల రకాల పనులను తగ్గించడం, భూ అభివృద్ధి పనులు చేపట్టకపోవడం తగదన్నారు. వంద రోజుల పని దినాలను రెండు వందల పని దినాలకు పెంచాలని, కనీస వేతనం రోజుకు రూ.800లు పెంచాలన్నారు. మహాసభ ఆమోదించిన చాప్టర్ ఆఫ్ డిమాండ్‌లను రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు పులి కల్పన, కార్యదర్శి చుంచు రాజేందర్, నాయకులు దుబాషి సంజీవ్, వేణులతతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పెద్దాసుపత్రి

మొదటి పేజీ తరువాయి..

ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు ఎంతమాత్రం తీసిపోకుండా ప్రతి రోగానికి చికిత్స చేసే విధంగా ఆసుపత్రి నిర్మాణం జరిగింది. ప్రథమ చికిత్స నుండి ప్రాణాంతకమైన కిడ్నీ, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులకు ఈ ఆసుపత్రిలో సేవలందననున్నాయి. కార్పోరేట్ స్థాయి హంగులతో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా నిర్మించిన ఆసుపత్రి రాబోయే రోజుల్లో అద్భుతమైన సేవలతో ఎన్నో ప్రాణాలను రక్షించే సంజీవనిగా మారబోతుంది. ఎంతో మంది





యుక్త వయసులోనే గుండెపోట్లకు గురవుతున్న దృష్ట్యా గుండె సంబంధిత పూర్తి స్థాయి వైద్య సేవలను ఇక్కడే అందిచేందుకు మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా 175 మంది వైద్యులు అందుబాటులోకి వచ్చే అవకాశం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉండడంతో పీడియాట్రీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, ఈఎన్‌టిలతోపాటు అన్ని రకాల సేవలతోపాటు 134 రకాల రక్త పరీక్షలను ఏకకాలంలో డయాగ్నోస్టిక్ హబ్‌గా ఆసుపత్రి మారబోతుంది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

కొండపాక, అక్టోబర్ 04, మనం న్యూస్: కొండపాదక మండల కేంద్రానికి చెందిన మహేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని, తెలంగాణ జాగృతి కార్యదర్శి అనంతుల ప్రశాంత్ రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్యపడవద్దని సూచించారు.



# దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం తథ్యం

**బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే**

**దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

**టిపిసిసి ఉపాధ్యక్షులు డా. పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి**

**ఘనంగా శ్రవణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు**

దుబ్బాక టౌన్, అక్టోబర్ 04, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం తథ్యమని, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు డా. పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. పదేళ్లుగా ఎంపి ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక అభివృద్ధికి ఏమీ చేయలేదని, ఇప్పుడు అసెంబ్లీ అభ్యర్థిగా బరిలో నిలిచారని, అప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడేం చేస్తాడని ప్రశ్నించారు. దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన రఘునందన్‌రావు ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. బిఆర్ఎస్, బీజేపి రెండు ఒకటేనని, మీదికి మాత్రం రెండూ బద్ధ శత్రువుల్లా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. దుబ్బాక ప్రజలకు సేవ చేసేందుకే ముందుకు వచ్చానని, పివిఆర్ ట్రస్టు తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటానని, దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలందరూ సంసిద్ధం కావాలన్నారు.





### ఘనంగా శ్రవణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

దుబ్బాక పట్టణ కేంద్రంలో పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రవణ్‌కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ఉదయం శ్రీ బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం రూ. 6 లక్షలు విరాళంగా అందజేశారు. నా జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తె లుపుతున్నానని, ఈ ప్రాంత ప్రజల కోసం పివిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రజలకు సేవ చేస్తానన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ ఆలయానికి రూ.6 లక్షల విరాళం అందించినందుకు గాను ఆలయ కమిటీ తరుపున చింతరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క బాలవెంకన్న, అందె రాజిరెడ్డి, కమలాకర్, గున్నాల సాయికృష్ణ, సంజీవరెడ్డి, అమ్మన శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, శ్రీనివాస్, నవీన్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

**కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ**

**హాజరైన సుడా ఛైర్మన్ రవిందర్‌రెడ్డి**

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 04, మనం న్యూస్ః క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట మండల పరిషత్ కార్యాలయంలో సిద్దిపేట అర్బన్, రూరల్ గ్రామాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నా. క్రీడా ప్రాంగణాల్లో ఆటలు ఆడుకోవడానికి కావాల్సిన క్రీడా వస్తువులను మంత్రి హరీష్‌రావు చొరవతో పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ స్పోర్ట్స్ కిట్‌లలో 27 రకాల ఆట వస్తువులు, వ్యాయామానికి సంబంధించిన వస్తువులు కూడా ఉన్న ట్లు తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో మరింత రాణించి గ్రామాలకు మండలానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సిద్ధరబోయిన శ్రీనివాస్, డివైఎస్ఓ నాగేందర్, రూరల్ జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, అర్బన్ వైస్ ఎంపిపి అల్లం ఎల్లం, ఎంపిడిఓశ్రీనివాస్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కమలాకర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





### ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్‌కు సన్మానం

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 04, మనం న్యూస్ః సిద్దిపేట నియోజకవర్గం నుండి ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా మిట్టపల్లి గ్రామానికి చెందిన సిద్ధరబోయిన శ్రీనివాస్ ఎన్నిక కావడం సంతోషంగా ఉందని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అయిన తర్వాత మొట్టమొదటి సారిగా సమావేశానికి వచ్చిన శ్రీనివాస్‌ను సుడా ఛైర్మన్ ఆధ్వర్యంలో అర్బన్, రూరల్ ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధరబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన మంత్రి హరీష్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు కేసీఆర్ పెద్దపీట

**ఎంపీపీ కీర్తి**



కోహెడ,అక్టోబర్ 4,(మనం న్యూస్)ః మత్స్యకారులకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి-సురేశ్ అన్నారు. మండలంలోని నాగ సముద్రాల గ్రామంలోని చెరువులో 51 వేల చేప పిల్లలను బుధవారం ఆమె వదిలారు.ఈ సందర్భంగా ఎంపీపీ కీర్తి మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ కూడా మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం లేదన్నారు. మత్స్యకారులకు 100 శాతం ఉచితంగా అందజేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో కుల వృత్తులకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఆమె తెలిపారు. మండల వ్యాప్తంగా 14,50,392 చేప పిల్లలను చెరువుల్లోకి విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి మల్లేశం, నాగసముద్రాల గ్రామసర్పంచ్ తైదల రవీందర్, ఎంపీటీసీ కొడముంజ మల్లవ్వ, గ్రామ ప్రజలు, ముదిరాజ్ సంఘ నాయకులు, తదితరులున్నారు.

# గురుకులాలు దేశానికే తలమానికం



హుస్నాబాద్,అక్టోబర్ 4,(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాలు దేశానికే తలమానమని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హుస్నాబాద్‌లో రాష్ట్ర గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల, బాలికల కళాశాలను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. రూ.5 కోట్లతో నిర్మించనున్న బాలుర గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా గురుకుల విద్యార్థులతో గౌరవ వందనం ఆమె స్వీకరించారు. ఆనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వాల 65 ఏండ్ల పాలనలో కేవలం 91 గిరిజన గురుకులాలు ఏర్పాటు చేస్తే, ప్రత్యేక రాష్ట్రంలో 9 ఏండ్లలో అదనంగా మరో 98 గురుకులాలు ఏర్పాటు చేసి ఏడు లక్షల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఒకే రోజులో 22 డిగ్రీ కళాశాలకు

**25 శాతం డైట్ చార్జీలు పెంచినం**

**ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షలు**

**కోటి మంది ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు**

**బతుకమ్మ చీరలతో నేతన్నల జీవితాల్లో వెలుగులు**

**గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**



మంజూరు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. 25 శాతం డైట్ చార్జీలు పెంచినమన్నారు. విదేశీ విద్యార్థుల కోసం అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని ఆమె స్పష్టం చేసారు. గురుకులాల్లో చదివే విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన



ఐఐటీచ ఎన్ఐటీ విద్యాసంస్థల్లో సీట్లు పొందుతున్నారని ఆమె పేర్కొన్నారు. అంతకు ముందు సిద్ధార్థ స్కూల్‌లో మహిళలకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌తో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ బతుకమ్మ చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు రూ.500 కోట్లతో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని ఆమె తెలిపారు. బతుకమ్మ చీరల కార్యక్రమంతో నేతన్నల జీవితాల్లో వెలుగులు నిండాయి అన్నారు. చేతినిండా పని లభించిందన్నారు. ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా ఇంట్లో తండ్రిగా అన్నగా సీఎం కేసీఆర్ ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ బతుకమ్మ పండుగకు, క్రిస్మస్ వేడుకలకు, రంజాన్ పండుగకు, పేద కుటుంబాలకు బట్టలు పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడా కూడా అమలు చేయడం లేదన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, కౌన్సిలర్‌లు భాగ్యరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.



## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎంపిపి, జెడ్పిటిసి

దౌల్తాబాద్, అక్టోబర్ 04, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళకు తెలంగాణ సాంస్కృతిక పండుగ బతుకమ్మ పండుగకు సీఎం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపిపి గంగాధర్ సంధ్య అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళలకు జెడ్పిటిసి రణం జ్యోతి, ఏఎంసి చైర్మన్ ఇప్ప లక్ష్మిలతో కలిసి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళలకు మొట్టమొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని వారు గుర్తు చేశారు. మహిళా రంగంలో మహిళలకు అన్ని విధాలుగా పట్టణాలకు ధీటుగా పల్లెల్లో కూడా ప్రోత్సహిస్తున్నారన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ వారం రోజుల పాటు జరుగుతుందని, ప్రతి మహిళ చీరలను స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేష్, ఈఓపిఆర్‌డి గఫూర్ ఖాద్రి, ఎంపిటిసి ఆది వనిత , ఇంచార్జ్ సర్పంచ్ ముత్యంగారి యాదగిరి, పంచాయతీ సెక్రటరీ యాదగిరి, వార్డు సభ్యులు నరేష్, విఓలు రజిత యాదగిరి, రేషన్ డీలర్ అన్నపూర్ణతోపాటు తదితరులు పాల్గొన్నారు.




# రెవెన్యూ డివిజన్ ఇవ్వకపోతే ప్రజలే బుద్ధి చెప్తారు

**జిఓ తీసుకొని రాకుండా ఎమ్మెల్యే సంఘీభావం తెలపడం సిగ్గుచేటు**

**బిజేపి యువమోర్చ జిల్లా అధ్యక్షులు బొంగోని సురేష్ గౌడ్**

చేర్యాల, అక్టోబర్ 04, మనం న్యూస్: చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నేతాజీ యువజన సంఘం కాయకులకు పూలమాల వేసి బీజేపి నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి తదనంతరం దీక్షకు సంఘీభావం తెలిపి బీజేపి యువ మోర్చ జిల్లా అధ్యక్షులు బొంగోని సురేష్ గౌడ్ మాట్లాడుతూ అన్ని హంగులు కలిగిన చేర్యాల ప్రాంతాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేసి ప్రాంత అస్తిత్వాన్ని దెబ్బతీశారన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ కావడమే మన లక్ష్యమని, పాత నియోజకవర్గాన్ని సాధించుకునే దిశగా చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని గత ఐదు సంవత్సరాల నుండి కొనసాగిస్తుందన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రిలే నిరాహార దీక్షలో కూర్చోవడం సిగ్గుమాలిన చర్య





అన్నారు. ఓట్లు కావాలంటే జిఓ ఇవ్వాలని, లేదంటే బీజేపి అధికారంలోకి రాగానే జిఓ తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ అందె బీరన్న, కందుకూరి సిద్ధిలింగం గుప్త, ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు, జనగామ జిల్లా అధ్యక్షులు పాకాల ఈసాకు, రజక సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు పోరండ్ల వెంకటేష్, రాంపురం కురుమ సంఘం అధ్యక్షులు శెట్టి ఓజయ్య, శవాల కిష్టయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**రెవెన్యూ డివిజన్ సాధనకు మద్ధతు**

చేర్యాల మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మాజీ ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు అన్నారు. చేర్యాలలోని అంబేద్కర్ విగ్రహం పాత బస్టాండ్ వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా పాత బస్టాండ్ దస్తావేజు లేఖరుల సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఆప్కో చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు మండల శ్రీరాములు దీక్షలకు సంఘీభావం తెలిపారు.

# మధ్యంతర భృతి కేవలం 5 శాతం కేటాయించడం బాధాకరం

దౌల్తాబాద్, అక్టోబర్ 04, మనం న్యూస్: ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న పిఆర్‌సి కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ మధ్యంతర భృతిని కేవలం 5 శాతంగా నిర్ణయించడం చాలా బాధాకరమని దౌల్తాబాద్ మండల పిఆర్‌టియు శాఖ అధ్యక్షులు మురికి రాజిరెడ్డి అన్నారు. బుధవారం రోజున ప్రధాన కార్యదర్శి త్యాగరాజుతో కలిసి మాట్లాడుతూ దేశం గర్వించే విధంగా తెలంగాణ ఉద్యోగులకు పిఆర్‌సి అందిస్తామన్న ముఖ్యమంత్రి మధ్యంతర భృతి కనీసం 18 శాతం తగ్గకుండా అందించాలని, ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న ప్రమోషన్‌లు బదిలీల్లో ప్రాథమిక స్థాయిలో బోధన అందిస్తున్న ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు లేకుండా బదిలీలు ఇవ్వడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కావున ప్రమోషన్‌లు పూర్తి చేసి తర్వాతనే బదిలీలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.



## ఎస్సీ ఎస్టీ ఛైర్మన్‌గా వెంకటయ్య ప్రమాణస్వీకారం

### శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



మిరుదొడ్డి, అక్టోబర్ 04, మనం న్యూస్‌ః సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్‌పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ ఛైర్మన్ బక్కి ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా బుధవారం హైదరాబాద్‌లో ప్రమాణ స్వీకారం చేయడంతో దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్లి ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. డిసిసిబి జిల్లా డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా నేడు ప్రమాణస్వీకారం చేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. మారుమూల ప్రాంతమైన భూంపల్లి గ్రామం నుండి ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేట భూంపల్లి మండల నాయకులతో పాటు దుబ్బాక నియోజకవర్గ తెరాస నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిరుదొడ్డి పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ రాజలింగారెడ్డితోపాటు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సీ ఎస్టీ ఛైర్మన్‌కు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు శుభాకాంక్షలు



దౌల్తాబాద్, అక్టోబర్ 04, మనం న్యూస్‌ః నూతనంగా ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన భూంపల్లి గ్రామానికి చెందిన బక్కి వెంకటయ్యను హైదరాబాద్‌లో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పూజిత వెంకట్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గానికి చెందిన వ్యక్తికి ఎస్సీ ఎస్టీ ఛైర్మన్ పదవి రావడం అభినందనీయమన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

### లబ్ధిదారులకు బిసిబంధు, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

#### ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్



జగదేవ్‌పూర్, అక్టోబర్ 04, మనం న్యూస్‌ః మునిగడప గ్రామానికి చెందిన లబ్ధిదారులకు బిసి బంధు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సర్పంచ్ బాల్‌లక్ష్మి ఐలయ్య ఐలయ్య, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కిరణ్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు బిసిబంధు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రం సుధాకర్, గోపాల్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తీరు బాధాకరం

### -ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉంటే నిధులివ్వరా..?

### -రాబోయే రోజుల్లో మేమేంటో చూపిస్తాం

### -దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 04, మనం న్యూస్‌ః గౌరవప్రదమైన మంత్రి పదవిలో ఉండి సిద్దిపేటకు రైలొచ్చినా శుభ సందర్భంలో హుందాగా వ్యవహరించాల్సిందిపోయి ఆయన వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమని, రాబోయే తరానికి నేర్పేది ఇదేనా అంటూ దుబ్బాక శాసన సభ్యులు రఘునందన్‌రావు ప్రశ్నించారు. రైల్వే ప్రారంభ సమయంలో మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, వారి అనుచరులు వ్యవహరించిన తీరు వేలాది మంది సాక్ష్యంగా నిలిచారని, ప్రజా ఆస్తులను ధ్వంసం చేసినందుకు గాను వారిపై వెంటనే పోలీస్ కేసులు నమోదు చేయాలన్నారు. బుధవారంనాడు ఎమ్మెల్యే రఘునందన్‌రావు, జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలో అడిషనల్ డిసిపికి చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి సిద్దిపేట





ప్రజల కోరికను నెరవేరిస్తే భారత ప్రధాని అన్న గౌరవం లేకుండా వారు వ్యవహరించిన తీరు జుగుప్సాకరమన్నారు. రైలు ప్రారంభ పండుగను గొప్పగా చేసుకోవడంలో తప్పు లేదని, పార్టీ కార్యక్రమంలా నిర్వహించడమే బాధించిందన్నారు. పబ్లిక్ ప్రాపర్టీని ధ్వంసం చేసి మంత్రి హరీష్‌రావు తన స్థాయిని తగ్గించుకున్నారని, 24 గంటలు గడుస్తున్నా ఎవరిపైనా కేసులు నమోదు చేయకపోవడం చూస్తుంటే పోలీసులు కూడా ఎవరికి కొమ్ము కాస్తున్నారో అర్థమవుతుందన్నారు. గత రెండు రోజుల క్రితం దుబ్బాకకు ఐఓసి బిల్డింగ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సమమయంలో తామెంత హుందాగా ప్రవర్తించామో, రైల్వే ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం వస్తే మీరెలా అడ్డుకున్నారో ప్రజలందరూ చూస్తున్నారన్నారు. దుబ్బాకలో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నందునే అభివృద్ధి జరగడం లేదని, అదే సోలిపేట సుజాత గెలిచి ఉంటే రూ.500 ఖర్చు చేసి అభివృద్ధి చేసేవాళ్లమంటూ స్వయంగా మంత్రి చెప్పడం దేనికి సంకేతమన్నారు. అదే తీరును ప్రధాని మోదీ అనుకుంటే సిద్దిపేటలో బీజేపి పార్టీకి ప్రాతినిధ్యం లేదు, గజ్వేల్‌లో లేదు, రాష్ట్రంలో అధికారం లేదనుకుంటే రైల్వే లైన్ వచ్చేదా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి బాలేష్ గౌడ్, బొమ్మ శ్రీరామ్, ఉడుత మల్లేశం, విభీషణ్‌రెడ్డి, సురేష్ గౌడ్, కోడూరి నరేష్, వెంకటేశం, సురేష్, బైరి శంకర్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

### జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ

సిద్దిపేట, అక్టోబర్ 04, మనం న్యూస్ ప్రతినిధిః పేద ప్రజల ఆభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ రోజారాధాకృష్ణ శర్మ అన్నారు. అన్ని రంగాల్లో ఇతర ప్రాంతాలకు రోల్ మోడల్‌గా నిలిచిన సిద్దిపేట జిల్లాలో అభివృద్ధి సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టిని సారించి ప్రజల సమస్యల్లో భాగస్వామ్యమవుతున్నామన్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక రెడ్డి సంక్షేమ సంఘంలో నిర్వహించగా పలు అంశాలపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా జెడ్పి ఛైర్మన్ రోజా శర్మ మాట్లాడుతూ ఇటీవల మృతి చెందిన స్వామినాథన్ హరిత విప్లవానికి నాంది పలికాడని, ఆహార కొరత లేకుండా ఏ మార్గాన్ని అనుసరించాలి, రైతు సంక్షేమం కోసం ఏం చేయాలన్న ఆయన సిఫారసులు ఆచరణీయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో జిల్లా అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి అర్హులైన లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఆయిల్‌ఫామ్ తోటల పెంపకంతో రాబోయే మరో రెండేళ్లలో ఈ ప్రాంతాల వాసులు ఆర్థికంగా ఎనలేని అభివృద్ధి సాధిస్తారనే నమ్మకం తమకుందని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆయిల్‌పామ్ సాగుకు





రైతులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జెడ్పి సిఈఓ రమేష్, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలు పాల్గొన్నారు.

#### తూతూ మంత్రంగా జెడ్పి సమావేశం

ప్రజా సమస్యలను తెలిపేందుకు అత్యంత ఉపయోగపడే జిల్లా పరిషత్ సమావేశం తూతూ మంత్రంగానే సాగిందని చెప్పవచ్చు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం తమ కనీస బాద్యత అన్న విషయం కూడా ప్రజాప్రతినిధులు విస్మరించడంతో సభ తూతూ మంత్రంగానే సాగిందని చెప్పవచ్చు తొమ్మిదంటే తొమ్మిది మంది జెడ్పిటిసిలు, మరో తొమ్మిది మంది ఎంపిపిలు, ఒక కో ఆప్షన్ సభ్యుడు మినహా మరెవరూ రాకపోవడంతో ప్రజాప్రతినిధుల కుర్చీలన్నీ ఖాళీగా కనిపించాయి. ఎంపిపి, జెడ్పిటిసిలే కాకుండా జిల్లా పరిధిలో ఎమ్మెల్యేలు, ఎంపిలుగా కొనసాగుతున్న వారు కూడా ఏ ఒక్కరు హాజరు కాకపోవడంతో హవ్వా... అంటూ పలువురు పెదవి విరిచారు. సమావేశాలకే రాకుంటే తమ సమస్యలు తెలిసేదెలా అంటూ వచ్చిన వారు వాపోయారు. ఎలాగూ సాధారణ ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్న ఉద్దేశ్యంతోనో లేకపోతే రాబోయే ఎన్నికల్లో బిజీగా ఉన్నారో తెలియదు కానీ, ఎంపిలు, ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడం చూస్తుంటే ప్రజా సమస్యలంటే ఏ మాత్రం పట్టవా...? అని అనిపించింది.

# పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## గజ్వేల్ ఏసిపి రమేష్



గజ్వేల్, అక్టోబర్ 04, మనం న్యూస్ః విద్యార్థులు తాము ఎంచుకొన్న కోర్సులో పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని గజ్వేల్ ఏసిపి ఎం. రమేష్ సూచించారు. గజ్వేల్ మండలం రిమ్మనగూడ సమీపంలోని సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాలలో కళాశాల సెక్రటరీ, సురభి వాణిదేవి ఆదేశాల మేరకు బి ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి రమేష్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తమ పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలు బాగుపడాలని కోరుకుంటారని, వారి నమ్మకాన్ని నిజం చేయడానికి విద్యార్థులు కృషి చేసి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని కోరారు. రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో వాటిలోని మంచిని గ్రహించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటి సంవత్సరం నుండే క్రమశిక్షణతోపాటు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధన కోసం కృషి చేయాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండి ఆన్‌లైన్‌లో వచ్చే లింక్‌లను క్లిక్ చేసి వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేయడం వల్ల ఇబ్బందులు పడవద్దన్నారు. ఫార్మసీ విద్యకు మంచి భవిష్యత్తు ఉందని, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. వెంకటరమణ మాట్లాడుతూ కళాశాల సెక్రటరీ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని, కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నా, వారి సలహాలు, సూచనలు పాటిస్తూ విద్యార్థులు వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఫార్మా రంగానికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని ఎక్కువ ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం ఉన్నత ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డా. శేష ఫనీంద్ర, డా. ఆర్. నిర్మల, చెరుకు నరేష్‌రెడ్డి, సౌందర్య, పూజిత, భారతి, ఈశ్వర్, బి. అరుణ, కృష్ణ, మజీద్, కె. అరుణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి హరీష్‌రావు తీరు సరికాదు

## మంత్రి దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపి నాయకులు



దౌల్తాబాద్, అక్టోబర్ 04, మనం న్యూస్ః సిద్దిపేటలో రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం టివిలో ప్రసారం జరుగుతుండగా రాష్ట్ర మంత్రి హరీష్‌రావు వ్యవహరించిన తీరు సరికాదని బిజేపి నాయకులు మండిపడ్డారు. రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి తీరుకు నిరసనగా బుధవారం దౌల్తాబాద్‌లోని శివాజీ చౌరస్తాలో మంత్రి హరీష్ రావు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీని కించపరిచే విధంగా తెరాస నాయకులు ఫ్లెక్సీ చింపడం సరికాదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మోదీ చేసిన అభివృద్ధిని చూసి మరోసారి చేసిన తప్పును ఆత్మ విమర్శ చేసుకొని నరేంద్రమోదీకి క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. సికింద్రాబాద్ నుండి సిద్దిపేట వరకు రైలు రావడానికి వందల కోట్లు పంపించి రైల్వే పాలన పనులను పూర్తి చేసి రైలును ప్రారంభిస్తే మోడీని కించపరచడం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషన్, ఉపాధ్యక్షులు గడ మీది స్వామి, ముత్యాల శ్రీనివాస్, సుచిత్ గౌడ్‌తోపాటు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె మరింత ఉధృతం



మిరుదొడ్డి, అక్టోబర్ 04, మనం న్యూస్ః ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు, రుద్రారం ఎంపిటిసి కాముని మంజులత అన్నారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ. 18 వేలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వారికి పనిభారం పెరిగి జీతం తక్కువగా ఉండడంతో వారి కుటుంబాన్ని పోషించే పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల డిమాండ్‌లు పరిష్కరించాలని, లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వాయప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటి, ఆశా కార్మికులు అరుణ, లక్ష్మి, స్వప్న, సుజాతతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జిఓ నెంబర్ 8 అమలు పట్ల సమ్మె విరమణ

## సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య




గజ్వేల్, అక్టోబర్ 04, మనం న్యూస్ః మధ్యాహ్న భోజన కార్మికులకు జిఓ 8 అమలు చేయడంతో సమ్మె విరమిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు సందెబో యిన ఎల్లయ్య అన్నారు. బు ధవారం స్థానిక పాలకేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా ఐఓసి కార్యాల యం వద్ద ర్యాలీ నిర్వహించి గేటు ముందు బైఠాయింపు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంఈఓలు ట్రెజరీలో పరిశీలన చేయగా పెంచిన వేతనాలు బిల్లుల అమలు చేయడం జరిగింది. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు తెలిపారు. ట్రెజరీ అధికారులు జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో పెంచిన జీతాలు ఖాతాల్లో వేసినట్లు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటచారి, సంఘం జిల్లా కార్యదర్శి బాలలక్ష్మి, బాసయ్య, భాగ్యలక్ష్మి, లక్ష్మి, అమృత, కవిత, యాదమ్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పావులా వడ్డీ రుణాల ఘనత కాంగ్రెస్‌దే

## మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు



దౌల్తాబాద్, అక్టోబర్ 04, మనం న్యూస్ః మహిళా సంఘాలకు పావులా వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేసి పావులా వడ్డీ రుణాలను అందిస్తే ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి తామే చేశామని మహిళలతో అనడం సరికాదని వారు హెచ్చరించారు. మహిళలకు, వృద్ధులకు, పింఛన్‌లు ఇచ్చిన ఘనత నాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో నాడు ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటి వరకు ఏ ఒక్కరు అభివృద్ధి చేయలేదన్నారు. తొమ్మిదేళ్ల నుండి ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఏం చేశాడో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్య వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దశరథరెడ్డి, మాజీ సర్పంచ్ భద్రయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు , పడాల మల్లేశం, బ్యాగరి రాజు, మహేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ఓట్లు మావి సీట్లు మీకా

## చట్టసభల్లో ముదిరాజ్‌లకు అధిక స్థానాలు ఇవ్వాలి

## గజ్వేల్‌లో ముదిరాజ్ సింహగర్జన ర్యాలీ

గజ్వేల్, అక్టోబర్ 04, మనం న్యూస్ః చట్ట సభల్లో అనాదిగా ముదిరాజ్‌లకు అన్యాయం జరుగుతుందని ముదిరాజ్‌ల సంఘం గర్జించింది. బుధవారం గజ్వేల్‌లో ముదిరాజ్‌లు భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ యువసేన ఉపాధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్, పిట్ల నగేష్, బైరి శంకర్, పిట్ల ఆంజనేయులు, రాయపోల్ జెడ్పిటిసి లింగాల యాదగిరి, న్యాయవాది రమేష్, బీమ లక్ష్మణ్, నారాయణతోపాటు తదితరులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఏర్పడ్డ నాటి నుండి ముదిరాజ్‌లకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. చట్ట సభల్లో రావాల్సిన రిజర్వేషన్‌ల ప్రకారం సీట్లు కేటాయించకుండా ఓట్లు వేయించుకొని రాజకీయ పార్టీలు గద్దెనెక్కుతున్నాయన్నారు. చట్ట సభల్లో ముదిరాజ్‌ల సమస్యలు చర్చించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. మాయమాటలతో రాజకీయ పార్టీలు ఓట్లు దండుకుంటున్నాయని, ధికారం వచ్చే వరకు ముదిరాజ్ ఓట్ల వెంబడి రాజకీయ పార్టీలు తిరుగుతూ ఆ తర్వాత పట్టించుకోవడం లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో అనేక చెరువు కుంటలు ఉన్నప్పటికీ అందులో చేపల అభివృద్ధికి చిన్న చేపలను వదిలినప్పటికీ అవి అభివృద్ధి చెందిన నాటికి ఇతర కులాల వారు వాటిని దండుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు గుంటుకు రామస్వామి, కాళ్ల సాయి, కేశమైన భాస్కర్, నాగులు, రొట్టెల శ్రీనివాస్, మర్కంటి పోచయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ దుకాణాల సముదాయ భవన ప్రారంభం



జగదేవ్‌పూర్, అక్టోబర్ 04, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ దుకాణాల సముదాయ భవనాన్ని సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పట్టణాలకు ధీటుగా గ్రామాలు అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ దుకాణ సముదాయాల నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం ద్వారా గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చెందనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు కొంపల్లి మహేష్, చిన్న సత్యం, సర్పంచ్‌లు, ఛైర్మన్‌లు పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మంత్రి హరీష్‌రావు

## బీజేపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 04, మనం న్యూస్ః సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని బీజేపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. సిద్దిపేటలో రైల్వే లైన్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేస్తున్న తరుణంలో మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు ప్రవర్తించిన తీరును నిరసిస్తూ బుధవారం బిజేఆర్ చౌరస్తా వద్ద మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట ప్రజల స్వప్నమైన రైల్వే లైన్‌కు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సహకరిస్తుంటే అభినందించాల్సిందిపోయి





ఇష్టంవచ్చిన రీతిలో ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. మంత్రిగా ఉంటూ కార్యకర్తలను రెచ్చగొట్టడమే కాకుండా వీధి రైడీల్లా అధికారులతో దురుసుగా ప్రవర్తించి ఎల్ఈడిని కాలితో తన్నడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధి చూసి తట్టుకోలేకనే మంత్రి అక్కసు వెలిబుచ్చుతున్నారన్నారు. మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి మోడీ ఫ్లెక్సీని చింపివేయాలని బిఆర్ఎస్ నాయకులకు చెప్పడం హేయమైన చర్య అన్నారు. గొడవకు కారణమైన మంత్రి, ఎంపితోపాటు బిఆర్ఎస్ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఉపేందర్‌రావు, ఉడుత మల్లేశం, బూరుగు సురేష్ గౌడ్, కోడూరి నరేష్, రోశయ్య, కొత్తపల్లి వేణు, తొడుపునూరి వెంకటేశం, రమేష్ గౌడ్, సంతోష్, వెంకట్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సానిటరీ ప్యాడ్‌ల పంపిణీ




కొండపాక, అక్టోబర్ 04, మనం న్యూస్ః కొండపాక మండలం బందారం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సానిటరీ ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కంపెనీ రిప్రజెంటేటివ్ శ్రీకాంత్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు సోమ కైలాసపతి, సత్యనారాయణ, వనజ, సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి నుండి సిటి పోలీస్ యాక్ట్ అమలు

### పోలీస్ కమీషనర్ శ్వేత

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 04, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి 12వ తేదీ వరకు సిటి పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. యాక్ట్ అమలులో ఉండే రోజులు కమీషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, అవసరమైతే ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు.

### ప్రభుత్వం ఆధ్వర్యంలో

## బతుకమ్మ చీరల పంపిణీ

### టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింత ప్రభాకర్



సదాశివపేట, అక్టోబర్ 04, మనం న్యూస్ః తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందని టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. బుధవారం సదాశివపేట పట్టణంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలకు టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింత ప్రభాకర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సంక్షేమంలో దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



### డిమాండ్‌లు పరిష్కరించే వరకు

## సమ్మె విరమించేది లేదు

### పదవ రోజు కొనసాగిన ఆశా వర్కర్ల సమ్మె

### బిక్షాటన చేస్తూ ఆశా వర్కర్ల నిరసన



తొగుట, అక్టోబర్ 04, మనం న్యూస్ః తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని ఆశా వర్కర్లు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశాలు చేస్తున్న సమ్మె పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం పెంచాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం, మంత్రి కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. మంత్రి కనీసం రూ. 18 వేల వేతనం చెల్లించాలని అడిగితే ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న వేతనాల గురించి చెప్పడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వంపెంచిన పనిభారంతో గ్రామాల్లో తిరిగి రోగాల బారిన పడుతున్నామని, జ్వరాలు, వ్యాధుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నామన్నారు. కావున ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని కోరారు.

## బక్కి వెంకటయ్యకు నాయకుల శుభాకాంక్షలు



కొండపాక, అక్టోబర్ 04, మనం న్యూస్ః రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బక్కి వెంకటయ్యను పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, కొండపాక ఎంపిటిసిలు మంచాల అనసూయ, కనకరాము లు, ఆరుట్ల లక్ష్మి, కనకయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్ , రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ రాగల దుర్గయ్య తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిద్దిపేట పరువు తీసిన బీజేపి బిఆర్ఎస్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 04, మనం న్యూస్ః సిద్దిపేటలో రైలు ప్రారంభోత్సవం రోజున బీజేపి, బిఆర్ఎస్ నాయకులు వీధి రౌడీల్లాగా వ్యవహరించి సిద్దిపేట పరువు తీసారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. బుధవారం రోజున ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ రైలును ప్రారంభించే సమయంలో నాయకుల ఫ్లెక్సీలో సీఎం కేసీఆర్ బొమ్మ లేదని బిఆర్ఎస్ నాయకులు బాహాబాహీకి దిగడం సరికాదన్నారు. బీజేపి, బిఆర్ఎస్‌లు ఒక్కటి కాదని రైల్వే స్టేషన్ వేదికగా డ్రామాలు చేశారని, కానీ ప్రజలు వారి నాటకాలను గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో ఎక్కడ ఓడిపోతామో అనే భయం వారిని పట్టుకుందన్నారు. ప్రజల సొమ్మును ధ్వంసం చేసిన బీజేపి, బిఆర్ఎస్ నాయకులపై రైల్వే పోలీసులు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపి, బిఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే కాంగ్రెస్ పార్టీయే అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు మజర్ మాలిక్, యువజన పట్టణ అధ్యక్షులు గయజుద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రశిద్, ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



తొగుట, అక్టోబర్ 04, మనం న్యూస్ః తొగుట మండల కేంద్రంలో ఇటీవల గజబీంకార్ లక్ష్మణ్ మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి సహాయం చేయాలని కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు. ఈ మేరకు మృతుని కుటుంబానికి బుధవారం రోజున మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధి శ్రీనాకర్‌రెడ్డి 50 కిలోల బియ్యం అందించారు. పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కుడు బాలమల్లు, కాసర్ల నర్సింలు పాల్గొన్నారు.

# మైనంపల్లి గ్రాండ్ ఎంట్రీ @ మెదక్



**కాంగ్రెస్‌లో చేరిక తర్వాత తొలిసారి మెదక్ రాక**

**ఏడుపాయల అమ్మవారికి పూజలు**

**అడుగడుగునా ఆత్మీయ స్వాగతాలు**

**భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు**

**సేవకులుగా ఉంటాం.. ఆశీర్వదించండి**

**మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**





మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 04, మనం న్యూస్ః వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు మైనంపల్లి రోహిత్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మెదక్ ప్రజలకు సేవకులుగా ఉంటామని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కోరారు. ఏఐసిసి అగ్ర నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మైనంపల్లి హన్మంతరావు తనయుడు రోహిత్ మొదటిసారిగా మెదక్ విచ్చేసిన ఇరువురికి మెదక్ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల నుండి దారి పొడవునా అపూర్వ స్వాగతం లభించింది. పాపన్నపేట మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సాధారణంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది వారికి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు మెదక్ ప్రజల రుణం తీర్చుకునేందుకు తన తనయుడు రోహిత్ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడని, మెదక్ ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబాటుకు గురైన మెదక్‌ఖ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటయ్యాక అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశించారని, కానీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అసమర్థత వల్ల మెదక్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో గజ్వేల్, సిద్దిపేట తరహాలో మెదక్ ఎందుకు అభివృద్ధి కాలేదని ఎమ్మెల్యేలు మీడియా ముఖంగా ప్రశ్నించారు. మెదక్ పట్టణానికి రింగ్‌రోడ్డు ఏమైందని, కోమటి చెరువు తరహాలో పిట్లంబేస్ చెరువు ఎప్పుడు మారుతుందని ప్రశ్నించారు. పాపన్నపేటలో బాలికల ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల ఏర్పాటు చేయడంలోస్థానిక ఎమ్మెల్యే విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయం రాగానే హామీల వర్షం కురిపించి గెలిచిన తర్వాత మర్చిపోయే లీడర్లకు ఓట్లు వేయవద్దన్నారు. కాగా మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి మెదక్ వస్తున్న విషయం తెలుసుకొని యువకులు, అభిమానులు భారీగా తరలివచ్చి డిజె పాటలతో డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. నియోజకవర్గ అభిమానుల అభిమానం చూసి మైనంపల్లి ఆనందం వ్యక్తం చేశారు. మెదక్ ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నానని, ఆశీర్వదించి గెలిపిస్తే అందరి రుణం తీర్చుకుంటానన్నారు. వారి వెంట పాపన్నపేట మండల సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షులు రమేష్ గుప్త, మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి, ఆర్కేల ఎంపిటిసి మౌనిక రాజు, బాచారం ఎంపిటిసి బాలమణి నరేందర్ గౌడ్, సత్య గౌడ్, జనార్ధన్‌రెడ్డి, ఆవుల గోపాల్‌రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న అవార్డుకు ఎంపికైన పూదరి వరప్రసాద్



కోహెడ, అక్టోబర్ 04, మనం న్యూస్ః హుస్నాబాద్ పట్టణానికి చెందిన గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్ 'సర్దార్ సర్వాయి పాపన్న' జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశఃలో జాతీయ అవార్డు గ్రహీత వరప్రసాద్‌కు ఎంపిక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మొఘల్ చక్రవర్తుల ఆకృత్యాలను ఎదురించి , బడుగుల హక్కుల కోసం పోరాడిన తొలి తెలంగాణ యోధుడు సర్వాయి పాపన్న స్ఫూర్తితో గీతా కార్మికుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. వృత్తినే నమ్ముకొని బతుకును ఈడుస్తున్న వారికి పెన్షన్‌లు, బీమా సౌకర్యం కల్పించడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. కొందరు భూస్వాములు అక్రమంగా తాటి, ఈత చెట్లను ధ్వంసం చేస్తూ తీవ్రంగా ఖండించి బాధితులకు అండగా నిలిచారని కొనియడారు. ఆయన సేవలను గురించి అవార్డుకు ఎంపిక చేశామని, వచ్చే నెల 15న ఢిల్లీలో అవార్డు బహుకరిస్తామని తెలిపారు. కాగా తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన రాధాకృష్ణకు అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్‌లకు వరప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

# మెదక్ కాంగ్రెస్‌లో రాజీనామాలు

**చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణ రాజీనామా**



మెదక్, అక్టోబర్ 04, మనం న్యూస్ః మెదక్ నియోజకవర్గానికి మరో కీలక నేత చిన్నశంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు రమణ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు. బుధవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన తన ప్రాథమిక సభ్యత్వానికి పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెదక్ నియోజకవర్గ కార్యకర్తలతో ఆటలాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిసారి ఎన్నికల ముందు ఊహించని అభ్యర్థిని బరిలోకి దింపుతూ సంవత్సరాల పాటు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వారికి నమ్మక ద్రోహం చేస్తుందని విమర్శించారు. 2014 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని పక్కనపెట్టి విజయశాంతికి, 2018లో అనూహ్యంగా నామినేషన్ ముగింపు సమయానికి అరగంట ముందు కొత్త అభ్యర్థి ఉపేందర్‌రెడ్డికి బి ఫామ్‌లు ఇచ్చి పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కనపెట్టిన కాంగ్రెస్ అధిష్టానం 2023లో ముచ్చటగా మూడోసారి అదే తీరుతో పదేళ్లకు పైగా పార్టీకోసం నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని, ఎన్నో కేసులు మోస్తూ మెదక్ నియోజకవర్గంలో అధికార బిఆర్‌ఎస్‌కు ధీటుగా కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిన తిరుపతిరెడ్డికి టికెట్ ఇవ్వకుండా పూర్తి అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏండ్లుగా ప్రతి ఎన్నికల్లో ఇదేవిధంగా కష్టపడ్డ వారికి కాకుండా కొత్తవారికి టికెట్ ఇస్తూ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నార న్నారు. తిరుపతిరెడ్డికి జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తూ వారికి మద్ధతుగా తనతోపాటు మండలంలోని వందలాది నాయకులు, కార్యకర్తలంతా కలిసి పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పించకపోవడం వల్లే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఒకవేళ తిరుపతిరెడ్డికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇస్తే ఆలోచిస్తామని, లేనిపక్షంలో మూడు నాలుగు రోజుల్లో కార్యకర్తలతో సమావేశం ఏర్పరచి వారి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. కాగా రామాయంపేట మండల పార్టీ అధ్యక్షులు శ్యామ్‌రెడ్డి నిజాంపేట మండల అధ్యక్షులు లింగం గౌడ్‌లు ఇదివరకే రాజీనామా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబాజీపేట ఎంపిటిసి జయమ్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉదయ్‌కుమార్, లక్ష్మీనారాయణ గౌడ్, స్వామి, అక్బర్, ములకల రాములు, చంద్రశేఖర్, సుధాకర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాలకు ధీటుగా గ్రామాల అభివృద్ధి

## గ్రామీణ ప్రాంతాల్లో సకల సౌకర్యాల కల్పన

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 04, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నందిగామ, పోచారం, పెద్దకంజర్ల, బచ్చుగూడెంలలో పర్యటించిన ఆయన పలు గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన, రూ.3 కోట్లతో నిర్మించిన నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం, రూ.22 కోట్లతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఆర్ఆర్ జంక్షన్ నుండి పెద్దకంజర్ల మీదుగా శివానగర్ వరకు రూ.22 కోట్లతో హెచ్ఎండిఏ నిధులతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు పెద్దకంజర్లలో శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. డివిజన్ పరిధిలో గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. నిరుపేద, మధ్య తరగతి ప్రజలు వివాహాది శుభకార్యాలకై అతి తక్కువ ఖర్చులో చేసుకునేందుకు వీలుగా సిఎస్ఆర్ నిధుల ద్వారా నూతన కళ్యాణ మండపాన్ని నిర్మించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీలకు శాశ్వత ప్రాతిపదికన ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణాల్లో గ్రామపంచాయతీ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ ప్రభాకర్, ఎంపిపి సుష్మశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి సుప్రజ వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, ఎంపిడిఓ బన్సీలాల్, సిఐ లాలూ నాయక్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## రైతురుణమాఫీ చెక్కులు అందజేత

### టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింత ప్రభాకర్




సంగారెడ్డి, అక్టోబర్ 04, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గంలో 13, 729 మంది రైతులకు రూ. 78.92 కోట్ల రుణమాఫీ ప్రభుత్వం చేసిందని టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింత ప్రభాకర్ తెలిపారు. సంగారెడ్డిలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం రుణ మాఫీ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలోని రైతు సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేవన్నారు. రైతు శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపి నాయకులు



కొండపాక, అక్టోబర్ 04, మనం న్యూస్ః ప్రధానమంత్రి నరేంద్రమోదీని కించపరిచే విధంగా వ్యవహరించిన మంత్రి హరీష్ రావు ఫ్లెక్సీని బీజేపి ఆధ్వర్యంలో కుకునూరుపల్లిలో బుధవారం దహనం చేశారు. సిద్దిపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ సమయంలో ప్రధాని ప్రసంగం వస్తున్న టివిని తన్నడం, టివిలను పగుల గొట్టడం, ఫ్లెక్సీ చింపివేయడంతోపాటు బీజేపి నాయకులపై దాడి చేయడాన్ని నిరసిస్తూ కుకునూరుపల్లిలో బీజేపి నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ హరీష్‌రావు ఫ్లెక్సీని దహనం చేశారు. బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇంచార్జ్ కుడిక్యాల రాములు, అధ్యక్షులు మన్నెం శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రెడ్డమైన లింగం, కిసాన్‌మోర్చ అధ్యక్షులు గౌరారం కృష్ణ, ఓబిసి మోర్చ అధ్యక్షులు పోచమైన స్వామి పాల్గొన్నారు.

## చేతివృత్తుల ఉపాధికి కుమ్మరి సారెలు

### ఎంపిపి రవిందర్ గౌడ్



జిన్నారం, అక్టోబర్ 04, మనం న్యూస్ః జిన్నారం మండలం వావిలాల జంగంపేట గ్రామాల ప్రజలకు సొంత నిధులతో జిన్నారం ఎంపిపి రవిందర్ గౌడ్ కుమ్మరి వృత్తుల ప్రజలకు కుమ్మరి సారెలను అందజేశారు. ఈ ఉపాధిని ఉపయోగించుకొని మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ రాబోయే రోజుల్లో చేతివృత్తుల కుటుంబాలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాచారం కాజీపల్లి ఎంపిటిసి భార్గవ్, వావిలాల ఉప సర్పంచ్ నవనీత్‌రెడ్డి, వార్డు సభ్యులు కరుణాకర్ గౌడ్, సుధాకర్ గౌడ్, కడారి రమేష్, ప్రకాష్ గౌడ్, కుమ్మరి సంఘం అధ్యక్షులు శ్రీకాంత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగ భద్రత కల్పించండి

### ఈ-పంచాయతీ ఉద్యోగుల డిమాండ్

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 04, మనం న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈ - పంచాయతీ ప్రాజెక్టు మేనేజర్లకు ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పే స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా ఈ-పంచాయతీ సంఘం అధ్యక్షులు నవీన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుత సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిదేళ్లుగా ఈ-పంచాయతీ ఆపరేటర్లుగా పని చేస్తున్నామని, మాకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదని, వెంటనే ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ - పంచాయతీ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పని చేస్తున్న 33 మంది డిపిఎంలకు పే స్కేల్‌ను అమలు చేయాలని, కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న 1619 మందికి ఉద్యోగ భద్రత, జూనియర్ అసిస్టెంట్ హోదా కల్పిస్తూ పే స్కేల్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింలు, గౌరవ అధ్యక్షులు మంద లక్ష్మణ్, కోశాధికారి సంతోష్‌కుమార్, మహిళా నాయకులు శాలిక, సుమలత, సాగర్, బాలకృష్ణరెడ్డి, నర్సింలు, మహేష్, స్వామి,నవీన్‌కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య



పాపన్నపేట, అక్టోబర్ 04, మనం న్యూస్ః అత్తవారింటి వేధింపులు తాళలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మల్లంపేటకు చెందిన సైదు లక్ష్మి (28)కి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. భర్త నగేష్, అత్త యాదమ్మ, మామ రాములు ఆడపిల్లలు పుట్టారని, మగ పిల్లలు పుట్టలేదని మానసికంగా వేధించడంతో మనస్థాపానికి గురై గ్రామ చెరువులో పడి చనిపోయిందని తెలిపారు. లక్ష్మి మృతికి భర్త, అత్త, మామలే కారణమని మృతురాలి తల్లి పెంటమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అందరికీ ప్రమోషన్‌లు ఇవ్వాలి

### రోస్టర్ విధానం సీనియార్టీని కొనసాగించాలి




గజ్వేల్, అక్టోబర్ 04, మనం న్యూస్ః హైదరాబాద్‌లో జరిగే ఛలో మింట్ కాంపౌండ్ ధర్నాలో భాగంగా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర యాదగిరి మాట్లాడుతూ ఉద్యోగులందరికీ ప్రమోషన్ ఇవ్వాలని, జేఎల్ఎం నుండి సిజియం వరకు కోర్టు కేసు పేరుతో పక్కదోవ పట్టించవద్దన్నారు. ఉద్యోగులందరికీ ప్రమోషన్ ఇవ్వాలని మెరిట్ కం సీనియార్టీపై ఇచ్చిన టిఓఓ 954 ఎస్‌పిఓఓ 101 ఎస్ఓఓ 37 టిజిఓ 62 ఆర్డర్లను రద్దు చేయాలన్నారు. అమలులో ఉన్న కన్వెన్షియల్ సీనియార్టీని కొనసాగించాలని, 85వ రాజ్యాంగ సవరణ ప్రకారం వచ్చిన హక్కులను భంగం కలిగిస్తున్న కాలం చెల్లిన క్యాచ్ ఆఫ్ రూల్‌ను అమలు చేయడం విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ గజ్వేల్ జనరల్ సెక్రటరీ మహేందర్, ఉపాధ్యక్షులు బాబు, మరాఠీ కృష్ణమూర్తి, ఫైనాన్స్ సెక్రటరీ గిరిబాబు, అసోసియేషన్ నాయకులు భాస్కర్, శ్రీకాంత్, స్వామి, అశోక్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

### గజ్వేల్ ఏసిపి రమేష్



జగదేవ్‌పూర్, అక్టోబర్ 04, మనం న్యూస్ః విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గజ్వేల్ ఏసిపి రమేష్ అన్నారు. బుధవారం రోజున మండల పరిధిలోని అలీరాజ్‌పేట సెయింట్ విన్సెంట్ హై స్కూల్ విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి వాటిపై జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్‌తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపి ఆదేశాల మేరకు ప్రతి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకై జిల్లా వ్యాప్తంగా షీ టీమ్‌లు నిరంతరం పని చేస్తున్నాయని, ప్రతి ఒక్కరు షీ టీమ్, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు, వాటి పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా వేధించినా, వెంటబడినా, ఇబ్బందులకు గురిచేసినా వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జానెట్, అధ్యాపకులు, షీ టీమ్ సిబ్బంది శ్రీరాములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.